వైద్యుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర

వైద్యులు విధులను సక్రమంగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర
- ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

మిర్యాలగూడ, మార్చి 26 : ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ఆదేశించారు. మంగళవారం ఆయన ప్రాంతీయ ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించారు. అటెండెన్స్ రిజిస్టర్ తెప్పించి చూసి హాజరు పట్టికను పరిశీలించారు. విధులకు హాజరైన సిబ్బంది, వైద్యులు హాజరు పట్టికలో సంతకాలు చేయాలన్నారు. సంతకాలు పెట్టకుండా ప్రజెంట్ అయినట్లు రాసుకోవడం సరి కాదన్నారు. ఆస్పత్రిలో వైద్యుల ఆసుపత్రిలో వైద్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య సిబ్బంది పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.

ఆస్పత్రిని పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో కేస రవి, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్‌సమరద్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, ఏఈ మొయిన్‌ఖాన్, వైద్యులు పాల్గొన్నారు.

వైభవంగా వరసిద్ధి వినాయకుడి బ్రహ్మోత్సవాలు

మిర్యాలగూడ, మార్చి 26 : పట్టణంలోని విద్యానగర్‌లో గల వరసిద్ధి వినాయక స్వామి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవాలను మంగళవారం వేదపండితులు ఘనంగా నిర్వహించారు. మండప పూజలు, లక్ష్మీగణపతి, రుద్రహోమాలు నిర్వహించారు. బుధవారం స్వామి వారి కల్యాణం నిర్వహిస్తున్నట్లు వినాయక సేవా సంస్థ అధ్యక్షుడు కాటేపల్లి నరసింహమూర్తి, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి తెలిపారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై తరించాలని కోరారు. కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

మిర్యాలగూడ, మార్చి 26 : టెట్ అర్హత ఫీజు తగ్గించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం టెట్ కన్వీనర్ రాధారెడ్డికి ఆయన వినతిపత్రం అందచేసి మాట్లాడారు. గతంలో టెట్ ఒక పేపర్‌కు రూ.200 ఫీజు ఉండగా దాన్ని రూ.1000 పెంచారని, రెండు పేపర్లు రాసే అభ్యర్థులకు రూ.300 ఉన్న ఫీజును ఏకంగా రూ.2 వేలకు పెంచారన్నారు. ఫీజులను ఈ స్థాయిలో పెంచడం నిరుద్యోగులకు అన్యాయం చేసినట్లే నన్నారు. ప్రభుత్వం వెంటనే టెట్ ఫీజు తగ్గించాలని, లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు కిరణ్, మహేశ్ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

- వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మణ్

మాల్, మార్చి 26 : నేటి నుంచి చింతపల్లి మండలం గొడకొండ్లలోని వెంకటేశ్వరనగర్‌లో గల అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ ఊరె లక్ష్మణ్ కోరారు. 27న లక్ష్మీగణపతి హోమం, 28న ఉత్సవ మూర్తుల కల్యాణం, 29న లక్ష్మీనర్సింహ స్వామి హోమం, 30న రథోత్సవం, లక్ష్మీనర్సింహ స్వామి కల్యాణం, 31న వెంకటేశ్వర స్వామి తులాభారం, ఏప్రిల్ 1న రుక్మిణీ సత్యభామ సహిత వేణు గోపాల స్వామి కల్యాణం, 2న ఉత్సవ మూర్తుల శోభాయాత్ర నిర్వహించనున్నారు. ఉత్సవాలకు పలువురు ప్రముఖులు హాజరవుతున్నట్లు తెలిపారు.

ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి

- ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలి
- ఎన్నికల సహాయ అధికారి పూర్ణచంద్ర

నకిరేకల్ : ఇందిరాగాంధీ సెంటర్లో 5కే రన్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎన్నికల సహాయ అధికారి పూర్ణచంద్ర

నకిరేకల్, మార్చి 26 : ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ నియోజకవర్గ ఎన్నికల సహాయ అధికారి, అదనపు కలెక్టర్ పూర్ణచంద్ర ప్రజలకు సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మంగళవారం నకిరేకల్ పట్టణంలో 5కే రన్ కార్యక్రమాన్ని ఏఆర్‌ఓ జెండా ఊపి ప్రారంభించారు. ఓటర్లకు అవగాహన కల్పించడమే 5కే రన్ ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్లు ఎస్‌కే జమీరుద్దీన్, ఎన్.మధుసూదన్‌రెడ్డి, గుగులోతు ప్రసాద్‌నాయక్, జి.కృష్ణ, వెంకటేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ డి.బాలయ్య, ఎంపీడీఓలు పాల్గొన్నారు.

28న కొండమల్లేపల్లి మండల సమావేశం

కొండమల్లేపల్లి, మార్చి 26 : కొండమల్లేపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 28న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాంరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్, ఎంపీపీ దూదీపాల రేఖాశ్రీధర్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. అధికారులు తమ శాఖల వారీగా అభివృద్ధి పథకాల రికార్డులు, వివరాలతో హాజరుకావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★Ready to Move: Hayathnagar Near Vijayawada Highway Beside Bus Stop Sup. Luxurious 3BHK Flats, 2 Side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-327957

INDUSIND BANK
COMMERCIAL VEHICLE FOR SALE
1) TATA SIGNA 4830T BSVI CAB CHASSIS 2023 MODEL TS29TB8020
Deal No.AVK02159D
Cell No.9959445310
D.No.797, 1ST FLOOR
Bharath Reddy Complex, Main Road, Kodada, Suryapet (Dist.) 508206

LOST
★I, Lakku Dasharadha S/o Ramulu Lakku R/o Ghattuppal, Chandur, Nalgonda Dist, TS-508253. Lost My Passport at Ghattuppal, Chandur,Nalgonda To Amberpet, Hyderabad. Passport Number: S1090160. If Found Please call : 9542280124
NT-327862

PLOT FOR SALE
★విజయవాడ హైవే @ రామోజీ ఫిల్మ్‌సిటీ ప్రక్కనే హైవే ఫేసింగ్‌కు & ఇళ్ల మధ్య HMDA వెంచర్‌లో వెంటనే ఇళ్లు కట్టుకునే ప్లాట్లు, బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. ఫోన్: 9666607146.
NT-5746

PLOT FOR SALE
★5th ఏప్రిల్ న్యూ వెంచర్ లాంచింగ్ విజయవాడ హైవే, నార్కెట్‌పల్లి దగ్గర 4 లైన్ల రోడ్ ప్రక్కన ఆహ్లాదకరమైన వాతావరణం నందు కాంపౌండ్ వాల్, స్విమ్మింగ్ పూల్, క్లబ్‌హౌస్ సౌకర్యంతోపాటు ఎర్రచందనం & 40 రకాల పండ్లమొక్కలతో 10 గుంటల ప్లాట్లు కలవు. గజం: 2,199/- మాత్రమే. సంప్ర: 9346363436.
NT-327974

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించి కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

జిల్లాలో 370 కొనుగోలు కేంద్రాలు

- 5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చు
- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ దాసరి హరిచందన

వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ హరిచందన

నల్లగొండ, మార్చి 26 : యాసంగిలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు గానూ జిల్లాలో 370 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని, 5.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌కు రావచ్చని అంచనా వేసినట్లు కలెక్టర్ హరిచందన తెలిపారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అన్ని జిల్లాల కలెక్టర్లు, పౌరసఫరాలు, మిషన్ భగీరథ అధికారులతో యాసంగి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, తాగునీటిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హరిచందన జిల్లా అంశాలపై మాట్లాడారు. జిల్లాలో 175 ఐకేపీ కేంద్రాలు, 180 పీఏసీఏస్, 15 రైతు ఉత్పత్తిదారుల కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలకు శిక్షణ ఇస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యాన్ని శుభ్రపరిచే యంత్రాలు, తూకం యంత్రాలు, అవసరమైన గన్నీ బ్యాగులు సిద్ధంగా ఉన్నాయన్నారు. తాగునీటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సంబంధించిన నిర్వహణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. రానున్న 10 రోజులపాటు ప్రతిరోజూ మండల స్థాయి అధికారులతో సెట్ కాన్ఫరెన్స్ లేదా టెలీకాన్ఫరెన్స్ నిర్వహించాలన్నారు. తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూడాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు పూర్ణచందర్, శ్రీనివాస్, సివిల్ సప్లయ్ డీఎం నాగేశ్వర్‌రావు, డీఏస్ఓ వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ నాగిరెడ్డి, జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీపీఓ మురళి, ఏస్ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పుట్టెడు దుఃఖంలోనూ పదో పరీక్షకు హాజరు

- అనారోగ్యంతో మృతి చెందిన తండ్రి.. పరీక్ష రాసిన విద్యార్థిని

పరీక్షకు హాజరైన తవిడబోయిన గాయత్రి

త్రిపురారం, మార్చి 26 : తండ్రి చనిపోయిన బాధను దిగమింగి విద్యార్థిని తవిడబోయిన గాయత్రి పదో తరగతి పరీక్షకు హాజరైంది. విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతిలో మంచి మార్కులు తెచ్చుకొని ఉన్నత చదువులు చదువాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్న సమయంలో గాయత్రికి విధి పరీక్ష పెట్టింది. నిన్నటి వరకు తనతో మాట్లాడుతూ అల్లారు ముద్దుగా పెంచుకున్న తండ్రి తవిడబోయిన చంద్రశేఖర్ సోమవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. తండ్రి దూరమయ్యాడనే బాధ ఒకవైపు, పరీక్ష జరుగుతున్న సమయం మరొకవైపు. ఆమె దుఃఖాన్ని బిగబట్టి మంగళవారం ఫిజికల్ సైన్స్ పరీక్షకు హాజరైంది. త్రిపురారం మండలం పెద్దదేవులపల్లికి చెందిన తవిడబోయిన చంద్రశేఖర్‌కు ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు. పెద్ద కూతురు గాయత్రి పదో తరగతి పరీక్షలు రాస్తుండగా రెండో కుమార్తె 5వ తరగతి, కుమారుడు 1వ తరగతి చదువుతున్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో తండ్రి చనిపోవడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న గాయత్రికి బంధువులు, గ్రామస్తులు ధైర్యం చెప్పి కంపసాగర్ మోడల్ స్కూల్‌లో పరీక్షకు పంపించారు. ఈ విషాద సంఘటన బంధుమిత్రులకు ఎంతో బాధను కలిగించింది.

సమావేశం సందర్భంగా హాలు బయట ఎండలో అవస్థలు పడుతున్న సంఘబంధాల మహిళలు

అమ్మల అవస్థ

- నాలుగు గంటలపాటు యాతన
- ఎండలోనే 120 మంది మహిళలు..

నకిరేకల్, మార్చి 26 : నియోజకవర్గ కేంద్రంలోని రైతువేదికలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లకు పాఠశాలల మౌలిక వసతుల కల్పనపై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా 320 మంది మహిళా సంఘాల అధ్యక్షులు హాజరయ్యారు. సరైన వసతులు లేక మహిళలు దాదాపు 4 గంటలపాటు నరకయాతన పడ్డారు. అమ్మలంటూ తమను అగౌరవ పరుస్తున్నారని పలువురు మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. రైతువేదికలో 150 నుంచి 180 వరకు కూర్చునే వీలుంది. మిగతావారంతా రైతువేదిక బయట ఎండలోనే ఉండాల్సిన పరిస్థితి. ఎండకు తట్టుకోలేక, అధికారులు తిడతారేమోనని భయపడి దాదాపు 4 గంటలు బయట అవస్థలు పడ్డారు. కింది స్థాయి ఉద్యోగులు సైతం ఆ వేదిక చుట్టుపక్కల ఉన్న చెట్ల కిందే నిలబడిన పరిస్థితి దాపురించింది. అరకొర వసతులపై విద్యాశాఖ, ఐకేపీ(సెర్ప్), మండల పరిషత్ అధికారులను నమస్తే తెలంగాణ ప్రశ్నించగా తమకు సంబంధం లేదంటే తమకు సంబంధం లేదంటూ పొంతనలేని సమాధానాలు చెబుతూ మొహం చాటేయడం గమనార్హం.

నగదు సీజ్

మర్రిగూడ, మార్చి 26 : మండలంలోని చర్లగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద మంగళవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలో రూ.3.30లక్షలు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ రంగారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండకు చెందిన మహ్మద్ ముదాసిర్ వాహనాన్ని తనిఖీ చేయగా 3.30లక్షల నగదు పట్టుబడినట్లు తెలిపారు. నగదుకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

పంటను తగులబెట్టిన వ్యక్తిపై కేసు

మిర్యాలగూడ రూరల్, మార్చి 26 : వరి పంటను తగులబెట్టిన వ్యక్తిపై రూరల్ ఎస్ఐ నరేశ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని వెంకటాద్రిపాలెం మాజీ సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డికి నందిపహాడ్ శివారులో 2.07 ఎరకాల భూమి ఉండగా, అందులో యాసంగి వరి సాగు చేశారు. కాగా బరపటి మల్లయ్య అనే వ్యక్తి వరి పొలానికి రెండు ప్రాంతాల్లో నిప్పటించినట్లు రైతు అశోక్‌రెడ్డి ఫిర్యాదు చేయడంతో విచారించి మల్లయ్యపై మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలి

- నల్లగొండ అడిషనల్ ఎస్పీ రాములునాయక్

నకిరేకల్, మార్చి 26 : స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ప్రజలు నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు వేయాలని నల్లగొండ అడిషనల్ ఎస్పీ రాములునాయక్ సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం, ఎస్పీ చందనా దీప్తి ఆదేశాల మేరకు మంగళవారం నకిరేకల్‌లో కవాతు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో 30 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించినట్లు తెలిపారు. బాధ్యత గల పౌరులుగా ఎన్నికల నిబంధనలు పాటించాలని, ఎవరైనా ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరామిరెడ్డి, ఎస్పీ డీఎస్పీ రమేశ్, నకిరేకల్ పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు గోపీకృష్ణ, శివతేజ, రాజు, ప్రవీణ్ పాల్గొన్నారు.

నకిరేకల్ పట్టణ పురవీధుల గుండా సీఆర్‌పీఎఫ్ బలగాలతో కవాతు నిర్వహిస్తున్న ఏఎస్పీ రాములునాయక్, డీఎస్పీ శివరామిరెడ్డి

ముగిసిన ఎర్రబెల్లి జాతర

నిడమనూరు, మార్చి 26 : మండలంలోని ఎర్రబెల్లి లింగమంతుల స్వామి జాతర ముగిసింది. జాతర చివరి రోజైన మంగళవారం యాదవులు సంప్రదాయ వాయిద్యాల నడుమ యలమంచమ్మ, అగుమంచమ్మ, కొమురమ్మలకు నైవేద్యం సమర్పించారు. లింగమంతుడు మాయోపాయంతో చెంచు గూడెంపై దాడి చేసిన సమయంలో మాణిక్యాలదేవి గొర్రెల మంద ప్రవేశ ఘట్టాన్ని మాణిక్యాలదేవి వేషధారణలో గట్టు వద్ద కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు.

జాతర ముగింపు సందర్భంగా గొర్రెల మందలో మాణిక్యాలదేవి ప్రవేశించడాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

అక్రమ నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

- కలెక్టర్ హరిచందనకు వినతి

నల్లగొండ రూరల్, మార్చి 26 : నల్లగొండ పట్టణంలోని 24 వార్డులో గల సిద్ధార్థ కాలనీలో పబ్లిక్ రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని మంగళవారం సిద్ధార్థ కాలనీ వాసులు జిల్లా కలెక్టర్ దాసరి హరిచందనకు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో శ్రీనివాస్, నీలవేణి, నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి ఉన్నారు.

చెర్వుగట్టుకు రూ.21,92,075 ఆదాయం

నార్కట్‌పల్లి, మార్చి 26 : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాయంలో హుండీని మంగళవారం లెక్కించారు. గుట్ట కింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,08,390, గుట్ట పైన స్వామివారి హుండీ ఆదాయం రూ.18,83,685 కలిపి మొత్తం 26 రోజులకు గానూ రూ.21,92,075 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ నవీన్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి గడువు పొడిగింపు

నల్లగొండ, మార్చి 26 : ఉమ్మడి జిల్లాలోని(సూర్యాపేట, నల్లగొండ)తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ 6 నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల భర్తీకి, సీఓఈ పాఠశాలల్లో 9వ తరగతికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా నల్లగొండ ప్రాంతీయ సమన్వయ అధికారి అరుణకుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 30వరకు www.tswreis.ac.in. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 21న ఉదయం11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పరీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తులు

నల్లగొండ, మార్చి 26 : గ్రూప్ 1,2,3,4, బ్యాంకింగ్, ఆర్‌ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ రాష్ట్ర స్థాయి, కేంద్ర స్థాయి ఉద్యోగాల కోసం ఫౌండేషన్ కోర్సు ద్వారా మూడు నెలలపాటు ఉచిత వసతితో కూడిన శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఈ నెల 28న నల్లగొండ పట్టణంలోని విశ్వదీప్ విద్యాపీఠ్ హైస్కూల్‌లో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిగ్రీ మార్కుల మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయించనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8465035932, 9010895239 నంబర్లను సంప్రదించాలని సూచించారు. గతంలో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందినవారు అర్హులు కారని, డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు తమ కుల, ఆదాయ, పదో తరగతి, డిగ్రీ, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరు కావాలని తెలిపారు.

జాతీయస్థాయి కబడ్డీ శిబిరానికి హాలియా విద్యార్థి

హాలియా, మార్చి 26 : హాలియాలోని వీఆర్ఎస్ పాఠశాలకు చెందిన ఎండీ అఫ్షా అండర్-16 సబ్ జూనియర్ విభాగంలో జాతీయ స్థాయి కబడ్డీ శిబిరానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివర్ల వెంకటయ్య మంగళవారం తెలిపారు. ఈ నెల 31 నుంచి ఏప్రిల్ 3 వరకు బిహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరిగే పోటీల్లో అఫ్షా రాష్ట్రం తరపున పాల్గొననున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థినిని సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ పరమేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భద్రకాళికి బోనాలు

వేములపల్లి, మార్చి 26 : మండలంలోని ఆమనగల్లులో పార్వతీ రామలింగేశ్వరస్వామి జాతరలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున స్వామివారి అగ్నిగుండాల ప్రవేశంతో జాతర ముగిసింది. అనంతరం ఆలయ ప్రాంగణంలోని భద్రకాళి అమ్మవారికి శివసత్తుల, పోతురాజుల విన్యాసాల నడుమ మహిళలు ఊరేగింపుగా వచ్చి బోనాలు సమర్పించారు. ఆలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు దంపతులు చీరెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పిల్లల సందీప్, మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్, ధర్మకర్తలు లొండ కలమ్మ, పెరుమాళ్ల జోజి, కొండా వెంకన్న, వాకిటి భిక్షం, ముత్యాల యుగంధర్ పాల్గొన్నారు.

డల్లాస్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో నృత్యాలు చేస్తున్న నల్లగొండ జిల్లాకు చెందిన మహిళలు

అమెరికాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

మిర్యాలగూడ, మార్చి 26 : నల్లగొండ జిల్లాకు చెందిన పలువురు మహిళలు అమెరికాలోని డల్లాస్ నగరంలో గల ప్రిస్కోలో మంగళవారం ఉమెన్ ఎన్‌పవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇండిపెండెన్స్ హైస్కూల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అమెరికా అభివృద్ధిలో తెలుగు మహిళలు పాలుపంచుకోవడం గొప్ప విషయమన్నారు. 'తెలుగు మహిళల కోట, స్త్రీ ప్రగతి పథమే బాట' అనే నినాదంతో కేవలం తెలుగు మహిళల కోసం 'మహిళా సాధికారతే' లక్ష్యంగా తెలుగు నేలకు చెందిన ఝాన్సీరెడ్డి హనుమాండ్ల 'ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్ (వెటా)' అనే సంస్థను 2019లో ఉత్తర అమెరికాలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ సమాజ సేవకు గానూ సురోమా సిన్హా మెర్సీ స్ట్రిక్ల్యాండ్‌కు ఆదర్శప్రాయమైన సేవా పురస్కారాలు అందించారు. ప్రముఖ తెలుగు ప్లేబ్యాక్ సింగర్ సుమంగళి, లంక శ్రీకాంత్ తమ పాటలతో ప్రేక్షకులను ఆనందింపజేశారు. కార్యక్రమంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ ప్రతిమారెడ్డి, ఆర్గనైజర్ కల్లూరి శైలజ, వెటా డల్లాస్ టీం సభ్యులు నవ్యాస్మృతిరెడ్డి, గాయత్రి, మాధవి, ప్రశాంతి, జ్యోత్స్న, రేఖ, రత్నమాల, సునీత, విశ్వా వేమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేస్తున్న సీపీఐ నాయకులు

ధర్మభిక్షానికి నివాళి

మిర్యాలగూడ రూరల్, మార్చి 26 : పేద కులవృత్తిదారుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడిన మాజీ ఎంపీ, దివంగత బొమ్మగాని ధర్మభిక్షం వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని యాద్గార్‌పల్లిలో గీత కార్మికులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, గీత కార్మిక సంఘం నాయకుడు రాయికింది సైదులు మాట్లాడుతూ.. రైతాంగ సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం రెండు పర్యాయాలు ఎంపీగా, మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొంది పేదల హక్కుల కోసం, వృత్తిదారుల హక్కుల కోసం పోరాడినట్లు గుర్తుచేశారు. ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శనీయమని కొనియాడారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు, గీత కార్మికులు ఆకిటి రామస్వామి, వెంకటయ్య, రామలింగం, హన్మంతు, సైదులు, లక్ష్మయ్య, రాములు, దయాకర్, రాంబాబు, నరేశ్ పాల్గొన్నారు.

రామగిరి : ధర్మభిక్షం వర్ధంతిని నల్లగొండలోని సీపీఐ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సుంకరి మల్లేశ్ గౌడ్, లొడంగి శ్రవణ్‌కుమార్, పబ్బు వీరస్వామి, గిరి రాము, లెనిన్, కౌసల్య, సుజాత పాల్గొన్నారు.

చందంపేట(దేవరకొండ) : దేవరకొండ పట్టణంలోని పర్వత్‌రెడ్డి భవన్‌లో ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ధర్మభిక్షం కృషిని కొనియాడారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సింహ, నాయకులు వెంకటయ్య, జయరాములు, రామస్వామి, రంగారెడ్డి, ఆంజనేయులు, యాదయ్య, రాంరెడ్డి, వెంకట్రాములు, వెంకటేశ్వర్లు, మైనొద్దీన్, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మునుగోడు : ధర్మభిక్షం వర్ధంతిని సీపీఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. రామచంద్రంగౌడ్, నర్సింహ, శ్రీను, యాదయ్య, వెంకన్న, జానీ, శంకర్, నరేశ్, యాదయ్య, సైదులుగౌడ్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ధర్మభిక్షం వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో భిక్షంరెడ్డి, సురేశ్, పాండురంగారావు, నిరంజన్‌గౌడ్, రఘుమయ్య, వెంకటయ్య, మహేందర్, సుభాశ్, వెంకటేశ్, ముత్యాలుగౌడ్, కేశవులుగౌడ్ పాల్గొన్నారు.

చిట్యాల : ధర్మభిక్షం వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక కార్యక్రమంలో సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు బొడిగె సైదులు, మండల కార్య